క్లుప్తంగా

వార్డుల్లో వీధిలైట్లు ఏర్పాటు చేయాలి



వినతిపత్రం ఇస్తున్న నాయకులు

రాయికల్: పట్టణంలోని రెండో వార్డు నుంచి మూడో వార్డు వరకు వీధి దీపాలు ఏర్పాటు చేయాలని కోరుతూ బీజేపీ దళిత మోర్చా ఆధ్వర్యంలో గురువారం మున్సిపల్ చైర్మన్ మోర హన్మాండ్లుతో పాటు అధికారులకు వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పట్టణంలో ఈ రెండు వార్డుల్లో వీధిలైట్లు లేపోవడంతో రాత్రిపూట విద్యార్థులు, కాలనీవాసులు ఇబ్బంది పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. సమస్య పరిష్కరించాలని మున్సిపల్ అధికారులకు వినతిపత్రం అందించారు. కార్యక్రమంలో నాయకులు బన్న సంజీవ్, పరాంకుశం, వంశీ, సాయికుమార్, అభిలాష్, రంజిత్, రాజేశ్ తదితరులు పాల్గొన్నారు.

డయాలసిస్ సెంటర్‌ను వినియోగించుకోవాలి



కేక్ కట్ చేస్తున్న డాక్టర్ సునీత

కోరుట్ల: కోరుట్ల ప్రభుత్వ ఆసుపత్రిలో ఏర్పాటు చేసిన కిడ్నీ డయాలసిస్ సెంటర్‌ను పరిసర గ్రామాల కిడ్నీ రోగులు సద్వినియోగం చేసుకోవాలని వైద్యాధికారి డాక్టర్ సునీతారాణి సూచించారు. ఈ మేరకు ప్రపంచ కిడ్నీ దినోత్సవం సందర్భంగా ఆసుపత్రిలో కేక్ కట్ చేశారు. కార్యక్రమంలో డాక్టర్ జగదీశ్వర్, డాక్టర్ వినోద్, డయాలసిస్ సూపర్‌వైజర్ రామకృష్ణ, స్వరూప, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

దివ్యాంగుడికి బ్యాటరీ సైకిల్ అందజేత



బ్యాటరీ సైకిల్ అందజేస్తున్న ఎంపీపీ శోభ

పెగడపల్లి: మండల కేంద్రానికి చెందిన చాతల్ల మల్లేశం అనే దివ్యాంగుడికి గురువారం బ్యాటరీ సైకిల్‌ను ఎంపీపీ శోభ అందజేశారు. ఎల్ఎం కొప్పుల ట్రస్టు ఆర్థిక సాయంతో ఈ సైకిల్ కొనుగోలు చేసినట్లు వారు తెలిపారు. కార్యక్రమంలో సర్పంచ్ శ్రీనివాస్, విండో చైర్మన్ భాస్కర్‌రెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ కరుణాకర్‌రావు, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు మల్లారెడ్డి, బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు సురేందర్‌రెడ్డి పాల్గొన్నారు.

నిరుపేద యువతి వివాహానికి చేయూత



నగదు అందజేస్తున్న సభ్యులు

మల్యాల: మండల కేంద్రంలోని నిరుపేద యువతి చెనవేని లక్ష్మి వివాహానికి తెలంగాణ యువ చైతన్య ఫౌండేషన్ ఆధ్వర్యంలో రూ.10వేలు అందజేశారు. మండల కేంద్రంలో గురువారం జరిగిన వివాహంలో ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు కర్నాల అనిల్ ఆర్థిక సాయం అందజేశారు. సామాజిక మాధ్యమం ద్వారా రూ.50వేలు సేకరించగా, మరో ఇద్దరు చిన్నారుల పేరిట ఫిక్స్‌డ్ డిపాజిట్ చేయాలని నిర్ణయించినట్లు అనిల్ తెలిపారు. బొజ్జ నర్సయ్య, వెంకటేశ్, శేఖర్, గంగనర్సయ్య, శ్రీనివాస్, రఘు, జ్యోతి, వివేక్, రాజేశ్ తదితరులు పాల్గొన్నారు.

ఆలయంలో విగ్రహ ప్రతిష్ఠాపన

జగిత్యాలరూరల్: జగిత్యాల మండలం పొలాస గ్రామంలో నూతనంగా నిర్మించిన శ్రీచక్రసహిత లలిత మాత అమ్మవారి ఆలయంలో గురువారం శ్రీమాన్ నంబి వేణుగోపాలచార్య కౌశిక్ పర్యవేక్షణలో విగ్రహ ప్రతిష్ఠాపనోత్సవాలు ఘనంగా నిర్వహించారు. రుత్వికులు 108 చక్రాలకు పూజలు నిర్వహించారు. భక్తులకు తీర్థ, ప్రసాదాలు అందజేశారు. ఈ సందర్భంగా అమ్మవారికి మహిళలు ప్రత్యేక పూజలు చేశారు. భక్తులకు అన్నదానం నిర్వహించారు. లలిత మాతా సేవా ట్రస్టు ఫౌండర్ చైర్మన్, సభ్యులు చెల్లా స్వరూప-సత్తయ్య, రంగ ప్రసన్న-శ్రీనాథ్, ఒట్టరి విద్యాదేవి-మహేశ్, కొమురవెల్లి అంజలి-అశోక్, రేగొండ నాగరాణి-సతీశ్, సామ రజిత-సునీల్‌కుమార్, నలుమాస్ రమ-మహేందర్, పెద్ది అశ్విని, కల్యాణి, సులోచన పాల్గొన్నారు.

పదేళ్లయినా.. నిరుపయోగంగా

- బస్టాండ్లలో ఆగని బస్సులు
- ప్రజలు రోడ్డుపై నిలబడాల్సిన పరిస్థితి
- పట్టించుకోని ఆర్టీసీ అధికారులు



దిగువ కొండగట్టు వద్ద ఆర్టీసీ బస్టాండ్

మల్యాల: బస్సులు ఆగాల్సిన బస్టాండ్.. ప్రైవేట్ వాహనాల పార్కింగ్ స్థలంగా మారింది. అధికారులు పట్టించుకోకపోవడంతో ప్రయాణికులు ఎండలో రోడ్డుపై బస్సుల కోసం ఎదురుచూడాల్సిన పరిస్థితి నెలకొంది. మల్యాల మండలం ముత్యంపేట గ్రామంలోని జగిత్యాల-కరీంనగర్ జాతీయ రహదారి పక్కనే దిగువ కొండగట్టు వద్ద, మల్యాల అడ్డరోడ్డు వద్ద ఆర్టీసీ బస్సులు నిలిపేలా, ప్రయాణికులు కూర్చునేందుకు బస్టాండ్లు నిర్మించారు. దశాబ్దకాలం గడుస్తున్నప్పటికీ బస్సులు మాత్రం బస్టాండ్‌లో ఆగడం లేదు. కరీంనగర్ నుంచి జగిత్యాలకు వెళ్లే దారిలో దిగువ కొండగట్టుకు వెళ్లే దారికి 30మీటర్ల దూరంలో బస్టాప్ ఉండగా, ఘాట్‌రోడ్డు వెంట భక్తులు వెళ్లే దారి వద్ద బస్సులు నిలుపుతున్నారు. రోడ్డుపైన బస్సులు ఆగుతున్నాయని ప్రయాణికులు.. ప్రయాణికుల కోసమే బస్సులు నిలుపుతున్నామని అధికారులు చెప్తున్నారు.

వినియోగంలోకి తీసుకురావాలని ప్రయాణికుల విజ్ఞప్తి..

కొంతమంది భక్తులు బస్టాండ్‌లో నిలుచున్నప్పటికీ బస్సులు మాత్రం కొండగట్టుకు వెళ్లే దారి వద్దనే నిలుపుతుండడంతో బస్సుల కోసం పరుగులు పెట్టాల్సిన పరిస్థితి నెలకొందని వారు వాపోతున్నారు. గతంలో అడపా దడపా బస్సులు నిలిపేవారు. రోడ్డుకు ఇటు జగిత్యాల వెళ్లే బస్సులు, ఇవతల కరీంనగర్ వెళ్లే బస్సులు నిలుపుతుండడంతో ట్రాఫిక్ సమస్య తలెత్తుతుండడంతోపాటు, ద్విచక్రవాహనదారులు ఇబ్బంది పడుతున్నారు. మల్యాల అడ్డరోడ్డులోని బస్టాండ్‌కు మరమ్మతు చేపట్టాలని గతంలో ఆర్టీసీ సీఎండీ సజ్జనార్‌కు స్థానికులు ట్వీట్ చేసినా.. నేటికీ స్పందన లేదు. ప్రస్తుతం యాచకులు ఉండేందుకు, వాహనాలు నిలిపేందుకు బస్టాండ్‌ను వినియోగిస్తున్నారు. కొండగట్టుకు నిత్యం వేలాదిమంది భక్తులు వచ్చే దిగువ కొండగట్టు బస్టాండ్‌ను అయినా వినియోగంలోకి తీసుకురావాలని స్థానిక ప్రజలు, భక్తులు కోరుతున్నారు.

బస్టాండ్‌లో నిలిపేలా చర్యలు తీసుకోవాలి



మల్యాల: బస్టాండ్లలో ఆర్టీసీ బస్సులు నిలిపేలా అధికారులు చర్యలు తీసుకోవాలి. బస్సులు రోడ్డుపై నిలుపుతున్నారు. దీంతో ఎండలో బస్సుల కోసం ప్రయాణికులు రోడ్డుపై నిలబడాల్సి వస్తోంది. మల్యాల అడ్డరోడ్డు, కొండగట్టు దిగువన బస్టాండ్లలో బస్సులు నిలపాలి.

– అంజిరెడ్డి, గుడిపేట

ఆర్‌వీ–2ఎల్ కాలువకు గండి

- కొల్వాయి గ్రామ రైతుల పొలాలకు నిలిచిన సాగునీరు



వృథాగా పోతున్న నీరు

సారంగాపూర్: రోల్లవాగు ప్రాజెక్టు దిగువన బీర్‌పూర్ మండలం కొల్వాయి గ్రామానికి సాగునీరు అందించే ఆర్‌వీ-2ఎల్ కాలువకు గుర్తుతెలియని రైతులు గురువారం గండిపెట్టడంతో కొల్వాయి గ్రామ రైతుల పొలాలకు రోల్లవాగు ప్రాజెక్టు నుంచి వచ్చే సాగునీరు పూర్తిగా నిలిచిపోయింది. రోల్లవాగు ప్రాజెక్టు నుంచి ఆర్‌వీ-2ఎల్ కాలువ ద్వారా కొల్వాయి గ్రామ రైతుల పంట పొలాలకు నీరు చేరుతుంది. బీర్‌పూర్ మండలం నర్సింహులపల్లె-తుంగూర్ గ్రామ శివారుల్లోని శాకసముద్రం వద్ద గండి పెట్టడంతో సాగునీటి సరఫరా నిలిచిపోయింది. కాగా నెలరోజుల క్రితం కొల్వాయి రైతులు గండిపడిన చోట శ్రమదానంతో కాలువకు మరమ్మతు చేశారు. అయితే మళ్లీ గండిపెట్టడంతో రైతులు ఆందోళన చెందుతున్నారు. దీనిపై డీఈ చక్రూనాయక్‌కు ఫిర్యాదు చేసినట్లు రైతులు తెలిపారు.

పరీక్షల్లో మాస్ కాపీయింగ్ జరగకుండా చర్యలు

జగిత్యాల: ఈ నెల 15 నుంచి ఏప్రిల్ 1 వరకు జరగబోయే ఇంటర్ వార్షిక పరీక్షల్లో మాస్ కాపీయింగ్ జరగకుండా తగిన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ యాస్మిన్‌బాషా అధికారులను ఆదేశించారు. ఈ మేరకు గురువారం ఇంటర్ పరీక్షలపై జిల్లా అధికారులకు, 29 పరీక్షా కేంద్రాల చీఫ్ సూపరింటెండెంట్‌లకు, డిపార్ట్‌మెంటల్ అధికారులకు పరీక్షల నిర్వహణపై దిశానిర్దేశం చేశారు. పరీక్షా కేంద్రానికి ఒక్క నిమిషం ఆలస్యంగా వచ్చినా.. లోపలికి అనుమతి ఇవ్వనందున, దూర ప్రాంతాల నుంచి పరీక్షా కేంద్రాలకు వచ్చే విద్యార్థుల కోసం తగిన విధంగా బస్సులు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. పరీక్షా కేంద్రాల వద్ద సౌకర్యాలు కల్పించాలని సూచించారు. పరీక్షల్లో మాస్ కాపీయింగ్ జరగకుండా తగు చర్యలు తీసుకోవాలని, ఇందుకు తగినంత ఫ్లయింగ్, సిట్టింగ్ స్క్వాడ్‌ను ఏర్పాటు చేయాలన్నారు. సమావేశంలో అదనపు కలెక్టర్ బీఎస్ లత, జిల్లా అధికారులు పాల్గొన్నారు.

బల్దియా అవినీతిపై విచారణ జరపాలి

జగిత్యాలటౌన్ : ప్రజలు కట్టిన పన్నుల ద్వారా వచ్చిన ప్రజాధనం ఖర్చులో దుబారాను అరికట్టి బల్దియా అవినీతిపై విచారణ జరిపి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని కాంగ్రెస్ ఫ్లోర్ లీడర్ కల్లెపెల్లి దుర్గయ్య డిమాండ్ చేశారు. గురువారం జరిగిన బల్దియా సాధారణ సమావేశం అనంతరం ఆయన మాట్లాడారు. రూ.45 లక్షలతో కొనుగోలు చేసిన స్వీపింగ్ మిషన్‌ను మూలనపడేసిన అధికారులు రిపేర్ల పేరిట రూ.5 లక్షల ఖర్చు చూపడం అవినీతికి పరాకాష్ట అన్నారు.

చర్యలు తీసుకోవాలి..

జగిత్యాల బల్దియాలో అనేక పద్దుల్లో అవినీతి చోటు చేసుకుందని, డిపార్ట్‌మెంట్‌తో పనులు చేయించి నాన్ డిపార్ట్‌మెంట్ పేరిట బిల్లులు తీసుకుంటున్నారని బీజేపీ బల్దియా ఫ్లోర్‌లీడర్ అనుమల్ల క్రిష్ణహరి ఆరోపించారు. సీఎం కేసీఆర్ పర్యటన సందర్భంగా ధరూర్ క్యాంపు వాటర్ ట్యాంకుకు రంగులు వేసేందుకు రూ.5.26లక్షల ఖర్చు చూపించిన అధికారులు ట్యాంకుకు ఒకవైపు మాత్రమే కలర్ వేసి వదిలేశారన్నారు. కలెక్టర్ స్పందించి బల్దియా ఆదాయ వ్యయాలపై విచారించాలని కోరారు.

కలెక్టర్‌కు ఫిర్యాదు

జగిత్యాల : జగిత్యాల మున్సిపాలిటీలో ప్రజాధనం దుర్వినియోగంపై చర్యలు తీసుకోవాలని కోరుతూ 35వ వార్డు కౌన్సిలర్ జయ శ్రీ కలెక్టర్ యాస్మిన్ బాషాకు ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పార్కు సమీపంలోని సెంట్రల్ డివైడర్లలో 12 ఖర్జూరా చెట్లు మినహా, మొక్కలన్నీ నర్సరీ నుంచి తీసుకువచ్చారని, వీటి ఖర్చుకింద రూ. 6.05 లక్షలు చూపించారని ఫిర్యాదులో తెలిపారు. రవాణా ట్రాక్టర్ కిరాయి పేరుపై రూ. 2.29 లక్షలు, చెట్లకు రంగులు వేయడం పేరిట రూ. 20 లక్షలు వెచ్చించినట్లు తప్పుడు లెక్కలు చూపించారని కలెక్టర్‌కు ఇచ్చిన ఫిర్యాదులో పేర్కొన్నారు.

న్యాయవాది మృతికి సంతాపం



నివాళి అర్పిస్తున్న న్యాయవాదులు

జగిత్యాలజోన్: జగిత్యాల బార్ అసోసియేషన్‌కు చెందిన న్యాయవాది తాలిబ్ నవాబ్ బుధవారం అనారోగ్యంతో మృతి చెందాడు. ఈ సందర్భంగా గురువారం బార్ అసోసియేషన్‌లో ఆయన చిత్రపటానికి నివాళి అర్పించారు. కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షుడు ముద్దం ప్రభాకర్, న్యాయవాదులు పాల్గొన్నారు.

వ్యవసాయ ఉత్పత్తులపై గోవా సందర్శన



గోవాలో ధర్మపురి మార్కెట్‌యార్డు సభ్యులు

ధర్మపురి: వ్యవసాయ ఉత్పత్తులపై మెలకువలు తెలుసుకోవడానికి ధర్మపురి వ్యవసాయ మార్కెట్ కమిటీ గురువారం గోవా సందర్శించింది. విజ్ఞాన విహారయాత్రలో భాగంగా గోవాలోని మాపూస పండ్ల మార్కెట్‌ను సందర్శించి వ్యవసాయ ఉత్పత్తుల పెంపుదల, యార్డు అభివృద్ధిపై అధికారులతో చర్చించారు. గోవాలో చేపడుతున్న వ్యవసాయ ఉత్పత్తులను జగిత్యాల జిల్లా ధర్మపురి మార్కెట్ యార్డులో నిర్వహించడానికి చర్యలు తీసుకుంటామని చైర్మన్ అయ్యోరి రాజేశ్ తెలిపారు. ఎంపీపీ చిట్టిబాబు, వైస్ ఎంపీపీ, పాలకవర్గ సభ్యులు, నాయకులు తదితరులు ఉన్నారు.

పట్టణాభివృద్ధే ధ్యేయం

జగిత్యాల: పట్టణాభివృద్ధే మున్సిపల్ పాలకవర్గం ధ్యేయమని మున్సిపల్ ఇన్‌చార్జి చైర్మన్ గోలి శ్రీనివాస్ అన్నారు. ఈ మేరకు గురువారం మున్సిపల్ సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ పట్టణంలో గతంలో కన్నా ఎంతో అభివృద్ధి జరిగిందన్నారు. మార్చి, ఏప్రిల్‌లో జరిగే పండుగలకు సంబంధించి రూ.23.30 లక్షలు కేటాయించగా, ధర్మసముద్రం ఫిల్టర్‌బెడ్ 7 ఎంఎల్‌డీ పునరుద్ధరణ నిమిత్తం రూ.80లక్షలు, పారిశుధ్య వాహనాల మరమ్మతు నిమిత్తం రూ.10 లక్షలు కేటాయించినట్లు వెల్లడించారు. అనంతరం పలు అంశాలను కౌన్సిల్ ఆమోదించింది. సమావేశంలో మున్సిపల్ కమిషనర్ బోనగిరి నరేశ్, డీఈ రాజేశ్వర్, మున్సిపల్ అధికారులు పాల్గొన్నారు.

కొనసాగుతున్న ప్రతిష్ఠాపనోత్సవాలు

సారంగాపూర్: బీర్‌పూర్ మండలం కొల్వాయి గ్రామంలో శ్రీలక్ష్మీగణపతి, సుబ్రహ్మణ్యస్వామి ప్రతిష్ఠాపనోత్సవాలు అంగరంగా వైభవంగా కొనసాగుతున్నాయి. ఉత్సవాల్లో భాగంగా గురువారం చతుస్థాన అర్చన, మూల మంత్రహవనం, వాస్తు పరియజ్ఞీకరణం, పలపుష్ప, శయ్యాదివాసం తదితర కార్యక్రమాలను అర్చకులు నిర్వహించారు.

సంక్షిప్త వార్తలు

✦ఆర్థికసాయం అందజేత

మల్యాల: మండల కేంద్రానికి చెందిన నిరుపేద యువతి గంగాలక్ష్మి వివాహానికి దాతలు సహకరించాలని తల్లిదండ్రులు చెన్నవేని నర్సవ్వ, భూమయ్య సామాజిక మాధ్యమాల్లో కోరారు. కాగా దుబాయ్ ఎల్లాల శ్రీనన్న సేవా సమితి స్పందించి, యువతి వివాహానికి హాజరై రూ.10వేలు ఆర్థికసాయం అందజేశారు. బాబు స్వామి, రమేశ్, నరేశ్, వినోద్, అనిల్ పాల్గొన్నారు.

✦శ్మశాన వాటికల్లో వసతులు కల్పించాలి

మెట్‌పల్లి: పట్టణంలోని వివిధ మతాలకు చెందిన శ్మశాన వాటికల్లో వసతులు కల్పించాలని మర్కజీ ఇంతేజామి కమిటీ అధ్యక్షుడు ఖుత్బుద్దీన్ కోరారు. ఈ మేరకు గురువారం పలు శ్మశాన వాటికలను ఆయన పరిశీలించారు. షకీల్, సాదక్, నయీం, ముఖీమ్, సాజిద్ ఉన్నారు.

✦కాంగ్రెస్ నాయకురాలికి సన్మానం

కోరుట్ల: మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని టీపీసీసీ నాయకుడు కాటిపెల్లి శ్రీనివాస్‌రెడ్డి గురువారం సన్మానించారు. కాంగ్రెస్ పార్టీ మహిళలకు అన్ని రంగాల్లో సమ ప్రాధాన్యం ఇచ్చిందన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ కిసాన్ సెల్ జిల్లా ప్రధాన కార్యదర్శి పోతుగంటి శంకర్‌గౌడ్, సీనియర్ నాయకుడు ఎర్దండి మోహన్‌రెడ్డి పాల్గొన్నారు.

✦కల్యాణ మండప నిర్మాణానికి భూమిపూజ

పెగడపల్లి: మండల కేంద్రం పెగడపల్లి గ్రామశాఖ రెడ్డి సంక్షేమ సంఘం కల్యాణ మండపం నిర్మాణానికి గురువారం భూమిపూజ చేశారు. సుమారు రూ.1.50 కోట్లతో కల్యాణ మండపం నిర్మించనున్నట్లు సంఘం ప్రతినిధులు పేర్కొన్నారు. సంఘం అధ్యక్షుడు నర్సింహారెడ్డి, ఎంపీపీ శోభ, డీసీసీ అధ్యక్షుడు లక్ష్మన్‌కుమార్, సర్పంచులు శ్రీనివాస్, శోభారాణి, మహేందర్‌రెడ్డి, కరుణాకర్‌రెడ్డి, విండో చైర్మన్ భాస్కర్‌రెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ కరుణాకర్‌రావు, మాజీ సర్పంచ్ జనార్దన్‌రెడ్డి, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు మల్లారెడ్డి, నాయకులు మల్లారెడ్డి, రాములుగౌడ్, శ్రీనివాస్‌యాదవ్ పాల్గొన్నారు.

✦కంటి వెలుగును వినియోగించుకోవాలి

కోరుట్లరూరల్: రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన కంటివెలుగు కార్యక్రమాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని జెడ్పీటీసీ దారిశెట్టి లావణ్య కోరారు. ఈ మేరకు మండలంలోని మాదాపూర్ గ్రామంలో కంటివెలుగు శిబిరాన్ని జెడ్పీటీసీ ప్రారంభించారు. కార్యక్రమంలో వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

✦బుగ్గారం మండల కేంద్రంలో..

బుగ్గారం: మండల కేంద్రంలోని జెడ్పీహెచ్ఎస్‌లో గురువారం కంటివెలుగు శిబిరాన్ని ఎంపీపీ బాదినేని రాజమణి, జెడ్పీటీసీ బాదినేని రాజేందర్ ప్రారంభించారు. వైస్ ఎంపీపీ సుచేందర్, కోఆప్షన్ సభ్యుడు రహమాన్, ఎస్ఎంసీ చైర్మన్ మూల శ్రీనివాస్‌గౌడ్, ఎంపీడీవో తిరుపతి పాల్గొన్నారు.

✦ఇబ్రహీంపట్నంలోని ఎర్దండిలో..

ఇబ్రహీంపట్నం: మండలంలోని ఎర్దండిలో కంటివెలుగు పథకం వైద్యశిబిరాన్ని ఎంపీపీ జాజాల భీమేశ్వరి ప్రారంభించారు. తహసీల్దార్ మహేశ్వర్, ఎంపీటీసీ రాధ, నాయకులు గంగాధర్, కంటివెలుగు ప్రత్యేక వైద్యాధికారులు పాల్గొన్నారు.

మార్కెట్ కమిటీ పాలకవర్గం స్టడీ టూర్



వేరుశెనగను పరిశీలిస్తున్న పాలకవర్గ సభ్యులు

వెల్గటూర్: వెల్గటూర్ మార్కెట్ కమిటీ పాలకవర్గ సభ్యులు స్టడీటూర్‌లో భాగంగా కర్నాటకలో పర్యటిస్తున్నారు. ఈ సందర్భంగా రాయచూర్ జిల్లాలోని కలబురిగి, జెవగిరి, సిందిగి, బీజాపూర్, రాయచూర్ మార్కెట్ యార్డులను సందర్శించి, అక్కడి వ్యవసాయ ఉత్పత్తులను, వేరుశెనగ పంట ఉత్పత్తులను పరిశీలించారు. వెల్గటూర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ పత్తిపాక వెంకటేశ్, వైస్ చైర్మన్ పొడేటి రవి, కమిటీ సభ్యులు జల్లెల్ల కనకయ్య, బూరగడ్డ రవి, మేరుగు మురళి, కుతాడి నాగరాజు, జాబు రాజన్న, మార్కెట్ కమిటీ కార్యదర్శి, సభ్యులు పాల్గొన్నారు.

ఫొటో స్టోరీ



ప్రమాదకరంగా రైల్వేట్రాక్ దారి

మల్యాల: మండలంలోని నూకపల్లి శివారులోని రైల్వేట్రాక్ వద్ద దారి ప్రమాదకరంగా మారింది. మల్యాల అడ్డరోడ్డుకు 100 మీటర్ల దూరంలో నూకపల్లి వెళ్లే దారిలో రైల్వే పట్టాల వద్ద దారికి ఇరువైపులా కంకర తేలింది. దీంతో పట్టాల వద్ద దారి లోతుగా మారడంతో వాహనదారులు పట్టాలు దాటి వెళ్లే క్రమంలో ప్రమాదం బారిన పడే అవకాశం ఉంది.

చదువుతోపాటు క్రీడల్లోనూ రాణించాలి



క్రీడాకారులను పరిచయం చేసుకుంటున్న డీఎస్పీ వంగ రవీందర్‌రెడ్డి

మల్లాపూర్: యువత చదువుతో పాటు క్రీడల్లోనూ రాణించాలని మెట్‌పల్లి డీఎస్పీ వంగ రవీందర్‌రెడ్డి సూచించారు. ఈ మేరకు గురువారం మండల కేంద్రంలోని కేవీఆర్ మినీస్టేడియంలో జరిగిన మల్లాపూర్ ప్రీమియర్ లీగ్ (ఎంపీఎల్) క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభోత్సవంలో ఆయన పాల్గొన్నారు. మల్లాపూర్ మినీస్టేడియంలో మండలవ్యాప్తంగా ఎంపీఎల్ కోసం ఫ్రాంచైజీలు ఏర్పాటు చేసుకుని జట్లను కొనుగోలు చేసి టోర్నమెంట్ నిర్వహించడం అభినందనీయమన్నారు. జెడ్పీటీసీ సందిరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి, ఎంపీపీ కాటిపెల్లి సరోజన-ఆదిరెడ్డి, తహసీల్దార్ రవీందర్, ఎస్సై నవీన్‌కుమార్, ఎంపీటీసీలు ఆకుతోట రాజేశ్, మరిపెల్లి సత్తెమ్మ-మల్లయ్య, పీఏసీఎస్ చైర్మన్ నేరేళ్ల మోహన్‌రెడ్డి, ఏఎంసీ మాజీ వైస్‌చైర్మన్ ముద్దం శరత్‌గౌడ్, ఎంపీఎల్ చైర్మన్ ఎండీ.మహబూబ్‌ఖాన్, నాయకులు క్యాతం జీవన్‌రెడ్డి, బిట్ల నరేశ్, ముద్దం రాజేంద్రప్రసాద్, గడ్డం తిరుపతిరెడ్డి, క్యాతం సురేశ్‌రెడ్డి, మ్యాకల సతీశ్, కాశవత్తుల లక్ష్మణ్, బొక్కల నాగరాజు, రాము పాల్గొన్నారు.

ముత్యంపేట చక్కెర ఫ్యాక్టరీ తెరవాలి



రాస్తారోకో చేస్తున్న నాయకులు

మెట్‌పల్లి: ముత్యంపేట చక్కెర కర్మాగారాన్ని పునరుద్ధరించాలని డిమాండ్ చేస్తూ పట్టణంలో గురువారం కాంగ్రెస్ నాయకులు రాస్తారోకో నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ ఉమ్మడి రాష్ట్రంలో నడిచిన ఫ్యాక్టరీని రాష్ట్రం ఏర్పడిన తర్వాత బీఆర్ఎస్ ప్రభుత్వం మూసేసిందని ఆరోపించారు. దీన్ని పునరుద్ధరించాలని రైతులు, కాంగ్రెస్ పార్టీ పెద్ద ఎత్తున ఆందోళనలు చేసినప్పటికీ ప్రభుత్వం స్పందించలేదన్నారు. ఫ్యాక్టరీని ప్రభుత్వం స్వాధీనం చేసుకొని నడుపుతుందని ఎన్నికల్లో రైతులకు ఇచ్చిన హామీని బీఆర్ఎస్ ప్రభుత్వం నిలబెట్టుకోవాలని డిమాండ్ చేశారు. నాయకులు ఎర్రాల హన్మాండ్లు, యామ రాజయ్య, అల్లూరి లింగారెడ్డి, మోతిభాయ్, రాజమణి, శారద, కట్కం గంగారెడ్డి, సురభి అశోక్, గంగాధర్, మారుతి, రజాక్, ప్రణయ్, నారాయణ, మోసిన్, వంశీ పాల్గొన్నారు.

వైభవంగా శ్రీమల్లికార్జునస్వామి విగ్రహ ప్రతిష్ఠ



విరాళం అందజేస్తున్న కార్తికేయ

మల్లాపూర్: మండల కేంద్రంలో గురువారం యాదవసంఘం ఆధ్వర్యంలో శివపంచయాతన శ్రీమల్లికార్జునస్వామి, మేడలమ్మ, కేతలమ్మ విగ్రహ ప్రతిష్ఠాపన ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. మహిళలు బోనాలతో తరలివచ్చి అమ్మవారికి నైవేద్యం సమర్పించారు. ఉమ్మడి జిల్లా మాజీ జెడ్పీచైర్‌పర్సన్ తుల ఉమ, మెట్‌పల్లి డీఎస్పీ వంగ రవీందర్‌రెడ్డి, బీజేపీ రాష్ట్ర నాయకులు పూదరి నిశాంత్ కార్తికేయ, జంగిలి సునీత, జెడ్పీటీసీ సందిరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి, ఎంపీపీ కాటిపెల్లి సరోజన-ఆదిరెడ్డి, తహసీల్దార్ రవీందర్, ఎంపీడీవో రాజశ్రీనివాస్, ఎస్సై నవీన్‌కుమార్, ఎంపీటీసీలు ఆకుతోట రాజేశ్, మరిపెల్లి సత్తెమ్మమల్లయ్య పాల్గొన్నారు. బీజేపీ నాయకులు నిశాంత్ కార్తికేయ రూ.10వేల విరాళం అందజేశారు. దేవాదాయ కమిటీ చైర్మన్ సంగ గంగరాజం, రైతుబంధు కమిటీ మండల అధ్యక్షుడు కొమ్ముల జీవన్‌రెడ్డి, మాజీ ఎంపీటీసీ మొరపు గంగరాజం, ఏఎంసీ మాజీ వైస్‌చైర్మన్లు ముద్దం శరత్‌గౌడ్, చిట్యాల లక్ష్మణ్, యాదవ సంఘం మండల అధ్యక్షుడు సంగ గంగరాజం పాల్గొన్నారు.

అంతర్జాతీయ మహిళా దినోత్సవం



సన్మానిస్తున్న తపస్ సంఘం నాయకులు



నాచుపెల్లి జేఎన్‌టీయూలో మహిళా దినోత్సవం

కోరుట్ల: అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని పట్టణంతో పాటు మండలంలోని ప్రభుత్వ పాఠశాలలకు చెందిన 130 మంది మహిళా ఉపాధ్యాయులను తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం ఆధ్వర్యంలో గురువారం సన్మానించారు. కార్యక్రమంలో ఎంఈవో గంగుల నరేశం, కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు లలిత, భూమయ్య, సంఘం అధ్యక్ష, కార్యదర్శులు గడిపెల్లి అంజయ్య, దాసరి రమేశ్, అందె శివ ప్రసాద్‌తో పాటు తదితరులు పాల్గొన్నారు.

నాచుపెల్లి జేఎన్‌టీయూలో..

కొండగట్టు: మండలంలోని నాచుపెల్లి జేఎన్‌టీయూ కళాశాలలో గురువారం మహిళా దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళలు జిల్లాలోని భగిని నివేదిత ఆవాసంలోని విద్యార్థినులకు రూ.17వేల నగదు, పుస్తకాలు పంపిణీ చేశారు. ప్రిన్సిపాల్ డా.రమేశ్, వైస్ ప్రిన్సిపాల్ డా.వేణుగోపాల్ పాల్గొన్నారు.